


# దందాలకు సిద్ధం

'రవి' రాకముందే బియ్యం దందా క్లోజ్

2 లో..

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 150 మంగళవారం | 12 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



# గుట్టు... గుట్టు...

## పోలీస్ బాసుల్లో టెన్షన్

- గత ఎమ్మెల్యేలకు అంటకాగడంపై విచారణ
- వారి బదిలీలపైనా నజర్
- త్వరలో స్థలమార్పిడి అంటూ ప్రచారం
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రక్షాలణకు శ్రీకారం

వివరాలు 2లో..

అధికార పార్టీ నేతలు అండగా ఉండగా తమకేంటి అన్నట్లుగా ఇంతకాలం విర్రవీగిన పోలీస్ బాసుల్లో టెన్షన్ మొదలైంది. బీఆర్ఎస్ సర్కార్‌లో ఇష్టారీతిగా వ్యవహరించిన పోలీసులు ఇప్పుడు ఆందోళనకు గురవుతున్నారు. విధులను పక్కన బెట్టి కేవలం స్థానిక ప్రజా ప్రతినిధులకు అంటకాగుతూ వారు ఏది చెబితే దానికి ఎస్ బాస్ అన్న వారిపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్ గా వ్యవహరిస్తోందన్న సమాచారంతో ఆగమాగమవుతున్నారు. అయితే ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రక్షాలనకు శ్రీకారం చుట్టింది. బీఆర్ఎస్ పాలనలో పార్టీకిగాని, స్థానిక ఎమ్మెల్యేకు గాని వ్యతిరేకంగా వ్యవహరించినా, మాట్లాడినా అలాంటి వారిపై అక్రమంగా కేసులు పెట్టడంతో పాటు లోపలేసి మక్కెలిరగ కొట్టిన రోజులను గుర్తు చేసుకుంటూ కుమిలిపోతున్నారు. అప్పడు అలా చేసి ఉండాల్సింది కాదంటూ మదనపడుతున్నారు. పోలీస్ బదిలీల్లోనూ అక్రమాలకు పాల్పడిన వారిపై కొత్త ప్రభుత్వం నజర్ పెట్టినట్లు సమాచారం. దీంతో తమకు స్థల మార్పిడి తప్పదంటూ పలువురు పోలీసులు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి



2లో

# చర్యలు తీసుకోండి

సీపీని కలిసిన దాస్యం వినయ్ భాస్కర్



8లో

# అదుపు తప్పిన బస్సు

పలువురు ప్రయాణికులకు గాయాలు



8లో

# ఇవేం పనులు..?

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంపై అసంతృప్తి

# గుట..గుట..



**పోలీస్ బాసుల్లో టెన్షన్**

**గత ఎమ్మెల్యేలకు అంటకాగడంపై విచారణ**

**వారి బదిలీలపైనా నజర్**

**త్వరలో స్థలమార్పిడి అంటూ ప్రచారం**

**రాష్ట్ర వ్యాప్తంగా ప్రక్షాలనకు శ్రీకారం**




**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** న్యాయానికి, ధర్మానికి కట్టుబడి పనిచేయాల్సిన పోలీసులు గత పాలకుల అండతో అనేత, అవినీతి అక్రమాలకు పాల్పడంతోపాటు వారి అడుగులకు మడుగులొత్తుతూ సమాన్య జనంపై లాఠీ ప్రతాపం చూపించిన వారిపై నయా సర్కార్ గుర్రుగా ఉంది. తమ విచక్షణను పూర్తిగా విస్మరించి ప్రజా ప్రతినిధి చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరించడంతోపాటు అడ్డొచ్చిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి లోపలేసి మక్కలిరగ కొట్టించిన వారిపై కాంగ్రెస్ సర్కార్ విచారణకు ఆదేశించడంతో పోలీస్ వర్గాల్లో టెన్షన్ మొదలైంది. తమ హక్కుల కోసం ఉద్యమించే వారిపై కూడా పోలీసులు లాఠీలు జులిపించి తమ ఉగ్ర రూపాన్ని ప్రదర్శించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అధికార బీఆర్ ఎస్ పార్టీ నేతలకు పోలీసులు రెడ్ కార్పెట్ పరుస్తూ ఇతరులెవరైనప్పటికీ వారిని దోషులుగానే పరిగణిస్తూ నానా ఇబ్బందులు పెట్టిన చీకటి రోజులపై కాంగ్రెస్ పార్టీ నజర్ పెట్టినట్లు సమాచారం.

### సామాన్య జనమే కాదు..

హక్కుల కోసం కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులేకాదు సాధారణ జనం కూడా నోరు తెరిచి మాట్లాడతేలని పరిస్థితిని గత పాలకులు తీసుకొచ్చారు. ఎవరైనా కాదు కూడదని వ్యవహరిస్తే వారిని వెంటాడి వేధించారు. అక్రమంగా కేసులు పెట్టారు. వారికి అండగా నిలిచిన పార్టీ నేతలు సైతం కేసులపాలు కావాల్సి వచ్చింది. ఇదే సమయంలో పోలీసులకు ప్రతిపక్ష నేతలకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధమే జరిగిందని చెప్పవచ్చు. పోలీసులు వారి పరిధి దాటి వ్యవహరిస్తున్నారంటూ ప్రతిపక్ష నేతలు బాహాటంగానే విమర్శించిన రోజులున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం ఇలా ఒక్కటేమిటి అన్ని పార్టీలకు చెందిన పలువురు నేతలు పోలీసుల అత్యుత్సాహానికి బలైన వారే.

### ఫ్రెండ్లీ పోలీస్ పేరిట..

ఫ్రెండ్లీ పోలీస్ పేరిట గత పాలకులు పోలీసుల కర్తవ్యాన్ని మరిచిపోయేలా చేశారు. అధికార పార్టీ మినహా ఇతరులను దోషులుగా మార్చారు. అయితే వారు చేస్తున్నది తప్పని తెలిసినా పాలకులను ఎదురించలేక ఎంతోమంది పోలీసులు తమలో తాము కుమిలిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఆ పాపాలే ఇప్పుడు పోలీసులను వెంటాడుతున్నాయన్న ఆరోపణలున్నాయి.

### బదిలీల్లోనూ అక్రమాలు..

అయితే పోలీస్ బదిలీల్లోనూ భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయి. అనుకున్న చోటుకు బదిలీ కావాలంటే ఎమ్మెల్యే ఇచ్చే లెటర్ ప్రామాణికంగా మారడంతో నాయకులు ఇష్టా రాజ్యంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. దీంతో సీనియారిటీ, సిన్సియారిటీని పక్కన బెట్టి పైరవీలకే పోలీస్ బాస్ లు పెద్ద పీట వేశారు. దీంతో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సామాన్యులకు న్యాయం జరుగలేదన్న ఆరోపణలున్నాయి. అయితే వీటన్నింటిపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించినట్లు సమాచారం.

### రాష్ట్ర వ్యాప్తంగా ప్రక్షాలణ..

రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో ప్రక్షాలనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో బాగంగానే హైదరాబాద్ సీపీ గా కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్ బాబు, తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ గా సందీప్ శాండీల్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులుల జారీ చేసింది. అదే విధంగా ఐపీఎస్ అధికారి అంజనీకుమార్‌పై కూడా సస్పెన్షన్ ఎత్తివేశారు. ఉద్దేశపూర్వకంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదన్న అంజనీకుమార్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సీఈసీ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ఫలితాల రోజు రేవంత్ రెడ్డి పిలిస్తేనే వెళ్లానంటూ వివరణ ఇచ్చారు. ఇలాంటిది మరోసారి జరగదని సీఈసీకి అంజనీకుమార్ హామీ ఇచ్చారు. దీంతో ఆయనపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి సీఈసీ సమాచారం ఇచ్చింది.

## చర్యలు తీసుకోండి

**సీపీని కలిసిన దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూని కోరారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో సీపీ కార్యాలయానికి వెళ్లి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సీపీతో మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అనుచరులు ధ్వంసం చేయడం నేరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులకు అధికారికంగా క్యాంపు కార్యాలయాలను నిర్మించారని వివరించారు. ఈ క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించారని తెలిపారు. నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగిదన్నారు. ఆనాడు వేసిన శిలాఫలకాన్ని మొన్న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ధ్వంసం చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తులను దౌర్జన్యంగా ధ్వంసం చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిని ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మేయర్ గుండు సుధారాణి, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, టీజీవీ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ కో-ఆర్డినేటర్ జనార్థన్ గౌడ్, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఫ్రీ లెఫ్ట్ వెళ్లే వాహన దారులు పడుతున్న బాధలను ప్రత్యక్షంగా చూసిన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు గుంతలు పడిన రోడ్డును శ్రమదానంతో పూడ్చి కొత్త రోడ్డు వేశారు. వివరాల్లోకి వెళితే.. వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ ఏరియాలో అండర్ బ్రిడ్జ్ వైపు వెళ్లే ఫ్రీ లెఫ్ట్ మార్గం గుంటలు పడటంతో ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తన సిబ్బంది, మిక్సర్ యజమానుల సహకారంతో మంగళవారం గంటలు పడిన రోడ్డుపై సిమెంట్ మిక్సర్ వేసి రోడ్డును చదును చేశారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించిన తీరుపట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఆస్పత్రికి ఎవరూ రావద్దు..

**బెడ్ పై నుంచి మాజీ సీఎం కేసీఆర్ కీలక సందేశం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** త్వరలోనే కోలుకుని మీ ముందుకు వస్తానని.. ఇన్ఫెక్షన్ వస్తదని డాక్టర్లు తనను బయటకు పంపడం లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. తుంటి గాయం కారణంగా సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గులాబీ బాస్ అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు కీలక విజ్ఞప్తి చేశారు. ప్రజలనుద్దేశించి ఇవాళ ఓ వీడియో విడుదల చేశారు. తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స అనంతరం తాను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని.. త్వరలో సాధారణ స్థితికి చేరుకుని మీ నడుమకే వస్తానని అన్నారు. అప్పుడిదాకా సంయమనం పాటించి.. యశోద దవాఖానకు ఎవరూ రావొద్దని.. తనతో పాటు వందలాది మంది పేషెంట్లు హాస్పిటల్‌లో ఉన్నందున మన వల్ల వారికి ఇబ్బంది కలగకూడదని అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తనపై అభిమానం చూపుతున్న ప్రజలకు కృతజ్ఞత తెలిపారు.

## దందాలకు సిద్ధం

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కొంతకాలంగా స్థబ్దంగా ఉన్న రేషన్ బియ్యం దందా జడలె విప్పుతోంది. అందుకు దళారులు వెంకట్ నారాయణలు సిద్ధమవుతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో బియ్యం దందాపై ఉక్కు సడలింపు జరుగుతుందని భావిస్తున్న కొందరు దళారులు కుడికంటికి తెలియకుండా 'ఎడమకంటి రవి'కిరణాలు భూమికి తాకకమునుపే వెంకట్ నారాయణ ప్రవేశించక ముందే బియ్యం దందా చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో బియ్యం దందా నిరోధక శాఖ అధికారులతో తమ మనసులోని మాటను విన్నవించుకుంటున్నారు. గత స్మృతులను నెరవేర్చుకుంటూ ఈసారి తాము భారీగా చెల్లించుకుని బియ్యం దందా కొనసాగిస్తామని తమ మనసులోని మాటను ముందు పెడుతున్నారు. తమకు ప్రజల్లో ఫాలోయింగ్ ఎంతో ఉందని నియోజకవర్గ ఎమ్మెల్యే వద్ద కట్టిగులు ఇస్తున్నారు. ఎన్నికలప్పుడు తాము ఇన్ని ఓట్లు ...అన్ని ఓట్లు.. ఎన్నో ఓట్లు వేయించామని కాకమ్మ కబుర్లతో ప్రగల్బాలు పలుకుతూ అసలు విషయం దాటవేస్తున్నారు. కాగా .. స్కాన్ చేయకుండానే రోగాని పసిగట్టే డాక్టర్ ఎమ్మెల్యే వీరి నూతన వస్త్రాలంకరణను కనిపెడతారో లేదో వేచి చూడాలి..

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, జనగామ :** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని, మహిళామనులు కూడా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జనగాయ జిల్లా కలెక్టర్ ని హెచ్. శివలింగయ్య సూచించారు. మంగళవారం జనగామ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో సౌకర్యాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులతో మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు అందిస్తున్న సేవలు వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 52 వేల మంది మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో లబ్ది పొందారని వెల్లడించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఆర్టీసీ డిపో మేనేజర్ వెల్దండి జ్యోత్స్న, సిబ్బంది ఉన్నారు.

# జాతీయ రైతు సంఘాల నాయకులపై కక్షపూరిత చర్యలు

## రైతు సంఘాల నాయకులు రాష్ట్రపతికి లేఖ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీకాంత్ ద్వారా భారత రాష్ట్రపతికి రైతు సంఘాల నాయకులు లేఖను పంపించారు.దేశంలో కరోనా వైరస్ సంక్షోభ సమయంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చినందున వాటిని వ్యతిరేకిస్తూ దేశ రైతు సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 13నెలలు చారిత్రాత్మక పోరాటం చేసిన ఫలితంగా మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న రైతు సంఘాల జాతీయ నాయకులపై ప్రభుత్వం కుట్రపూరితమైన నిర్బంధాలతో పాటు విదేశీ ప్రయాణాలను నిషేధించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలను ఉపసంహరించుకున్న సమయంలో రైతు సంఘాల నాయకులపై కేంద్ర ప్రభుత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పాలిత ప్రాంతాలు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది. కానీ, రెండు సంవత్సరాల తర్వాత రైతు సంఘ నాయకుడు యద్వీర్ సింగ్ కొలంబియా దేశంలో జరిగే అంతర్జాతీయ రైతు సంఘాల సదస్సుకు హాజరైందుకు వెళుతుండగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. మరొక రైతు సంఘం నాయకుడు అర్జున్ బలియన్ నేపాల్ వెళ్లకుండా అడ్డుకున్నారు. వీరేందర్ సింగ్ కు కోర్టు ద్వారా నోటీసులు పంపించారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ ద్వారా సంఘ నాయకులకు నోటీసులు పంపించారని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులకు రాతపూర్వక ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రతీకార చర్యలకు పూనుకోకుండా ఉండేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని, రైతు ఉద్యమకారులపై పెట్టిన అన్ని రకాల కేసులను ఉపసవరించుకునేలా చేయాలని వారు రాష్ట్రపతికి పంపిన లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కేఎం జిల్లా నాయకులు వీరగొని శంకరయ్య, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, వల్లందాస్ కుమార్, మైదంపాని, ఎన్నంనేని వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

## సీపీ, కలెక్టర్లను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను, హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ సిక్తా పట్నాయక్ లను మంగళవారం నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ, కలెక్టర్లు నూతన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.



## అయ్యప్ప పడి పూజ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కరీమాబాద్ శ్రీ సీతారామస్వామి అయ్యప్ప స్వామి భక్తులకు కుటీరం ఏర్పాటుకు మేయర్ గుండు సుధారాణి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తానని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. ఎంతో కఠినమైన నియమాలతో, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాములు 41రోజులు స్మరించడం వలన అట్టి భక్తులకు అయ్యప్ప స్వామి కృప కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా సోమవారం తన నివాసంలో కరీమాబాద్ శ్రీ సీతారామస్వామి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం పోస్టర్ ను కార్పొరేటర్ మరుపల్ల రవి ఆవిష్కరించారు. మాలధారణతో భక్తిభావం పెంపొందుతుందని, దీని వలన భగవంతుని ఆశీర్వాదాలతో పాటు మన ఆరోగ్యాలు బాగుగా ఉంటాయని మరుపల్ల రవి అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో గురుస్వామి దయ్యాల కృష్ణ, చెన్నూరి శ్యామ్ రాజ్, తోట తిలక్, మండల కిరణ్, బిల్లా కిరణ్, రేణుకుంట్ల రంజిత్, బూర నాగస్వామి, రాముల రాజు, కొత్తకొండ రాజేష్, మాటేటి రాజేష్, అనుమాండ్ల నవీన్‌లు ఉన్నారు.

## ఎమ్మెల్యే నాయినిని కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం



**వరంగల్ వాయిస్, సుబేదారి :** హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, పాలకవర్గం మంగళవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడిగా ఎన్నికైన నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుత పాలకవర్గం ప్రజా సేవ కార్యక్రమాలలో ముందుందని పాలకవర్గాన్ని అభినందించారు. తనవంతుగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీకి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ.శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల రక్షణకు అండగా నిలుస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** కార్మికుల హక్కుల రక్షణ కోసం, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలో డాక్టర్ రామచంద్రనాయక్ ను సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ సివిల్ సప్లై, సిటీ హమాలీల హక్కుల రక్షణ కోసం పాటుపడతానని, బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో అగ్రభాగంలో నిలుస్తానని, సంక్షేమ ఫలాలను అన్ని వర్గాలకు అందించడానికి ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, పోలేపాక వెంకన్న, మల్లెపాక వెంకన్న, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, వీరన్న, అంజి పాల్గొన్నారు.

## 17 నుంచి సద్గురు శివానందమూర్తి 95వ జన్మదినోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పూజ్య సద్గురు శ్రీశ్రీశ్రీ కందుకూరి శివానందమూర్తి 95వ జన్మదినోత్సవ వేడుకలు డిసెంబర్ 17 నుంచి 20 డిసెంబర్ వరకు నిర్వహించుచున్నట్లు మేనేజింగ్ ట్రస్ట్ శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ వరంగల్ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయి సంగీత్య, నృత్య, ప్రేరణి పోటీలు జూనియర్స్ కు, సీనియర్స్ కు మూడు రోజులు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మొదటి బహుమతి రూ.4116/, రెండో బహుమతి రూ.2016/, మూడో బహుమతి రూ.1116/ ఇవ్వనున్నట్టు తెలిపారు. మరో ట్రస్ట్ బండారు సాయి నారాయణ మాట్లాడుతూ ఈ వేడుకలకు దేశ విదేశాల నుంచి భక్తులు, ఐఏఎస్ ఆఫీసర్లు, ఐపీఎస్ ఆఫీసర్లు హాజరవుతున్నట్టు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు సోమరామయ్య , మాదారపు సదాశివుడు, గందే ఉమాశంకర్, రేపాల రామచందర్, ఎండీ లాయక్ అహ్మద్ పాల్గొన్నారు.

# జాతీయ జిమ్నాస్టిక్ పోటీలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రతి విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఏడ్యుకేషన్ ) ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర అన్నారు. హనుమకొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్ పోటీల్లో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జి.అనూష ఒక బంగారు, రజత పతకం, ఆర్ వేణు ఏడు బంగారు పతకాలు, ఆర్.వర్షిత్ రెండు బంగారు, ఒక రజత పతకాలు, టి.జీవన్ కుమార్ రెండు బంగారు, ఒక వెండి పతకం, బి.ప్రహాషిక ఒక బంగారు, మూడు రజత పతకాలు సాధించి ఈనెల ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర విద్యార్థులను అభినందించి, అధ్యాపకులతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో పోటీ తత్వాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలిచి, కళాశాల కీర్తిని దేశవ్యాప్తంగా చాటడం చాలా సంతోషకరమన్నారు. జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకాలను సాధించాలని విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సహకరించాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించేందుకు సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల ప్రాంత చరిత్రను చెబుతూ ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తెచ్చేందుకు అందరూ వారి వారి శాఖల పరంగా సహకారం అందించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి యువత ద్వారానే సాధ్యమని, యువతకు తగు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగిన సలహాలు, అవసరమైన చర్యలు తీసుకోవడానికి సూచనలు ఇవ్వవలసిందిగా అధికారులను ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. యువత ఉద్యోగ ఉపాధి రంగాలు రాణించగలిగితే వారి కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతాయని, తద్వారా నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అన్నారు. అందుకు యువకులకు కావలసిన ఉపాధి అవకాశాలను పెంపొందించుటకు సాధ్యసాధ్యాలపై అధికారులతో చర్చించి పలు నిర్ణయాలు చేశారు. పోలీసు శాఖ నుంచి ప్రతి గ్రామానికి 10మంది యువకులను ఎంపిక చేసి మండలానికి కనీసం 100మందిని గుర్తించి వారికి తగిన శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి రంగాల్లో రాణించేలా చర్యలు చేపట్టేందుకు తగిన విధి విధానాలను ఖరారు చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రతి డిపార్ట్ మెంటు వారి వారి శాఖలకు సంబంధించిన మెరుగైన ప్రణాళికతో చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు జిల్లా అధికారులతో మరోసారి తిరిగి డిసెంబర్ 21న సమావేశం నిర్వహించాలని, ఆ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యేలా వారికి సమాచారం ఇచ్చి మెరుగైన ప్రణాళికతో నివేదికలను తీసుకొని రావలసిందిగా రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని పోలీసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం నూతనంగా ఎన్నికైన శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డిని అధికారులు పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్ఎంపీ వైద్యుడికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన ఆర్ ఎంపీ వైద్యుడు, మండల కోశాధికారి మార్త సురేష్ తండ్రి మార్త రాజయ్య (68)అనారోగ్యంతో మృతిచెందగా, మృతుడికి తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కమిటీ తరపున రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఒరుగంటి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, తోటి వైద్య మిత్రులు మామిడాల వెంకట్రాజం, మాచబోయిన రామస్వామి, బాణాల వీరస్వామి, వంగర రమేష్, వంగర రాజు, చేపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు తీవ్ర అన్యాయం

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో గత అనేక సంవత్సరాలుగా పనిచేయుచున్న అల్ క్యాడర్ల ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రామా రాజేష్ ఖన్నా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో జీవో నెంబర్ 510 విడుదలైన సందర్భంగా కొద్దిమంది పై స్థాయి కేటగిరీల వారికి మాత్రమే జీతాలు పెంచి కింది కేటగిరీల వాళ్లను విస్మరించడం జరిగిందన్నారు. దీంతో నాటి నుంచి నేటి వరకు కూడా కిందిస్థాయి సిబ్బంది జీతాలు పెంచకుండా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. నేషనల్ హెల్త్ మిషన్ స్కీం ద్వారా సిబ్బందికి సరిపడా బడ్జెట్ ఉన్నప్పటికీ వీరి ద్వారా అన్ని రకాల పనులను చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం జీవో 510 ప్రకారం జీతాలు మాత్రం పెంచడం లేదని మండిపడ్డారు. ఎన్ హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ జీతాల పెంపు కోసం గతంలో అనేక పర్యాయాలు ఆరోగ్య శాఖ కమిషనర్, డీహెచ్ శ్రీనివాస్ కు పలువార్లు విన్నవించినా సమస్య పరిష్కరించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉద్యోగుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ఎంలో సుమారు 17 వేల మంది దాదాపు 23సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికీ ఇప్పుడున్న ఖర్చులకు తగ్గట్టు జీతాలు ఇవ్వకపోగా కనీసం ఇచ్చే జీతాలు అయినా 5న ఇవ్వాలని కోరారు. ఇప్పటి నుంచి నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెల5న జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్నికోరారు.

# నైపుణ్యాభివృద్ధి పెంపుకు వేదికగా వర్క్‌షాప్



**వరంగల్ వాయిస్, నిట్ వరంగల్ :** ఈ నెల 11 నుంచి 22 వరకు "వాటర్‌షెడ్ల అడ్వాన్స్‌లలో హైడ్రోలాజిక్ మానిటరింగ్" అనే అంశంపై రెండు వారాల గియన్ కార్యక్రమం ప్రారంభించారు. డా.ఆల్ఫ్రెడ్ జె కళ్యాణపు టేనస్సీ టెక్నలాజికల్ యూనివర్సిటీలో సివిల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. డా.ఆల్ఫ్రెడ్ జె.కళ్యాణపు వాటర్‌షెడ్ల హైడ్రోలాజిక్ మానిటరింగ్‌లో తాజా పురోగతిపై తన నైపుణ్యాన్ని పంచుకున్నారు. ప్రారంభ సమావేశంలో డాక్టర్ కె.వెంకట రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మనాలి పాల్, డాక్టర్ వి.వంశీ కృష్ణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ పాల్గొన్నారు. గ్లోబల్ దృక్కోణాలు, స్థానిక నైపుణ్యం కలయికతో హైడ్రోలాజిక్ మానిటరింగ్ రంగంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి వర్క్‌షాప్ ఒక వేదికగా ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# వ్యవసాయ కార్మికుల హామీలు అమలు చేయాలి

## బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు పరచేందుకు అవసరమైన కార్యాచరణ ప్రారంభించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పంట పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ. 5,000చొప్పున రైతుల ఖాతాలో వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం స్వాగతించ దగినదన్నారు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలను అందజేస్తామని చేసిన వాగ్దానం అమలు కోసం వ్యవసాయ కార్మికులు ఎంతో నమ్మకంతో ఎదురు చూస్తున్నారన్నారు . ఇల్లు లేని నిరుపేదలు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలలో అనేక కేంద్రాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని, వారందరికీ పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఆరులక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి 125గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు 150 రోజుల పని కల్పించాలని, కనీస కూలి రేటు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, జాబ్ కార్డులు లేని వారందరికీ వెంటనే ఇచ్చే ఏర్పాటు చేసి పనులు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందించాలని, 57సంవత్సరాలు నిండిన అర్హత గల వారందరికీ నెలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ మంజూరీ చేయాలన్నారు. రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు చౌక ధరలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పొన్నంను కలిసిన జంగా, నమీండ్ల



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ అండ్ బీసీ వెల్ఫేర్ మంత్రిగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ కుమాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, నమీండ్ల శ్రీనివాస్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# రంగనాథ స్వామి దేవాలయంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశిబుగ్గలోని ప్రసిద్ధిగాంచిన రంగనాథ స్వామి దేవాలయంలో మంగళవారం భక్తుల సహాయ సహకారాలతో రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాస ముగింపు సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయంలో మహా చండీహోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, ప్రధాన కార్యదర్శి చిలుపూరి సురేష్, కోశాధికారి సుల్తానా సమ్మక్క, ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ మెంబర్స్ మౌటం శ్రీనివాస్, విరాట్ ప్రకాష్ రెడ్డి, మంచాల స్రుజన, కోలా కవిత, శ్రీరాముల పుష్పలీల, రాగుల ప్రసాద్, కూరపాటి రవికుమార్, పిట్టల కోటి, తలకోటి రమేష్, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భాష మీద పట్టు సాధించాలి



**వరంగల్ వాయిస్, కురవి :** స్థానిక హెడ్ పీ హెచ్ పాఠశాలలో మహబూబాబాద్, కురవి, సిరోలు మూడు మండలాల యూపీ లెవల్ తెలుగు కాంప్లెక్స్ సమావేశం కాంప్లెక్స్ హెచ్ఎం ఎండీ వాహిద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశ సందర్శనకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రామారావు విచ్చేసి, విద్యలో వెనుకబడిన పిల్లలకు భాష మీద పట్టు సాధిస్తేనే భాషేతర విషయాలు నేర్చుకునేందుకు వీలవుతుందన్నారు. కరోనా కాలంలో విద్యార్థులు నష్టపోయిన జ్ఞానాన్ని తిరిగి పొందడానికి ఉన్నతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి పాఠశాలలో చదవడం, రాయడం అనే అభ్యాసాలను విధిగా పిల్లలతో చేయించి విద్యలో వారిని రాణించేలా తయారు చేసే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి పైన ఉందన్నారు. బోధనా విధానాన్ని సోపాన క్రమంలో బోధించి ఆశించిన సామర్థ్యాలలో అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కురవి, సిరోలు మండలాల ఎంఎన్ఓలు బాలాజీ, లచ్చిరామ్, డీఆర్పీలు గన్నోజు ప్రసాద్, తండ హరీష్ గౌడ్, మూడు మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ తిరుమల రాజు మామయ్య మర్రి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబాన్ని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ఇప్పగూడెం గ్రామంలో ఉన్న వెంకటయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## క్రికెట్ పోటీలకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, స్పోర్ట్స్ :** హనుమకొండ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో జనవరి నెలలో వరంగల్ జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సేయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ కన్వీనర్ యన్.నారాయణ రెడ్డి తెలిపారు. కోదండపాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, సీబీఎస్సీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మారలేని ఉదయభాను రావు మాట్లాడుతూ ఈ ఎంపిక పోటీల ఎంట్రీలు జనవరి 3, 2024 నుంచి జనవరి 5, 2024 వరకు హనుమకొండలోని సెయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ నందు స్వీకరిస్తామని తెలిపారు. ఎంట్రీలు చేసుకున్న పాఠశాలల ?డ్రా నిర్వహణ జనవరి 8 న జరుగుతుందని అలాగే జనవరి 17 నుంచి జనవరి 24 వరకు టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో క్రికెట్ సంఘం బాధ్యులు బండారి ప్రభాకర్, మట్టేడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మదర్సా అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్ బాలుర ఉర్దూ పాఠశాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రిన్సిపాల్ బదీ ఉజ్జమా మంగళవారం మదర్సాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 నూతన ఏడాదిలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సమయపాలన, క్రమశిక్షణతో కూడిన వ్యవస్థ అత్యంత శక్తి వంతంగా ఉంటుందన్నారు. రానున్న కాలంలో మైనార్టీలకు సంబంధించి అన్ని సంక్షేమాలు, పథకాలు కొత్త ప్రభుత్వం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మజ్జిద్ సదర్ రజబ్ అలీ, మైనార్టీ పెద్దలు మహ్మద్ అఫ్జల్ మియా, జిలాని, మక్సూద్, ఖాసీం, సబ్దార్, సయ్యద్ లతీఫ్, అబ్దుల్ సత్తార్, అవేజ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# పాత సావాసాలు వదిలేయాలి

### ప్రభుత్వ గ్యారంటీలను అర్హులకు చేర్చాలి
### డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** అధికారులు పాత సావాసాలు వదిలేయాలని, గతంలో చేసిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీలను అర్హులకు అందేలా ప్రణాళికలు రూపొందించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అధికారులను సూచించారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేకు అధికారులు శాలువాలు, బొకేలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన అంతమైందని, డోర్నకల్ నియోజకవర్గం నిరంకుశత్వం నుంచి విడుదల పొందిందన్నారు. పేదలకు సంక్షేమం అందని ద్రాక్షగానే మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారులు పారదర్శకంగా పని చేయాలని, అర్హులను గుర్తించి ప్రభుత్వం నుంచి అందే ప్రతి ఫలాలను వారికి చేర్చాలన్నారు. నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన చేయాలని, ఇకపై ప్రజల నుంచి ఏ అధికారి కూడా నయా పైసా అదనంగా ఆశించకూడదన్నారు. త్వరలోనే మరో సమీక్ష నిర్వహిస్తానని, శాఖల వారీగా ఆయా రోజుల్లో సమీక్షలు నిర్వహించి సమస్యల సాధన, ప్రజా సంక్షేమ పునరుద్ధరణ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే గ్యారంటీలను అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మండల నాయకులు కాలం రవీందర్ రెడ్డి, సోమ్లు తండా సర్పంచ్ కృష్ణా, మద్దోజ్ వెంకన్న, ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, మునిసిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ సైదులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అక్రమ ఆస్తులపై బీజేపీ నిరసన

### అక్రమాస్తులను జప్తు చేసి, చర్యలు చేపట్టాలి
### బీజేపీ నేత పగడాల కాళీ ప్రసాద్ రావు



**వరంగల్ వాయిస్, పరకాల :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు జార?ండ్ రాష్ట్ర కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహూ అక్రమ ఆస్తులకు నిరసనగా మంగళవారం పరకాల పట్టణం బస్టాండ్ కూడలిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం ప్రభారి దేవునూరి మేఘనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కాళీప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహూ ఇంటి పైన కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఇన్ కమ్ టాక్స్ దాడుల కారణంగా అక్రమంగా సంపాదించిన సుమారు రూ.350 కోట్ల నగదు నిల్వలు బయటపడ్డాయని, ఇంకా అతనిపై దర్యాప్తు జరుగుతుందన్నారు. ఒక ఎంపీ ఇన్ని కోట్లు సంపాదించడం వెనక కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. దీనిపై వారికి పొత్తు ఉందనే సందేహం దేశంలో ప్రతి పౌరుడికి ఉందని ఎద్దేవా చేశారు. ఇలాంటి అక్రమ ఆస్తులను కూడగట్టి దేశాన్ని కొల్లగొడుతున్న నాయకులపై చర్యలు తీసుకొని ఆస్తులను జప్తు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకుల దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, ఉపాధ్యక్షులు నాగలి రంజిత్, పాలకుర్తి తిరుపతి, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, పున్నమి అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆకుల రాంబాబు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చిలుక ప్రశాంత్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు గోనెల నరసింహ, బూత్ అధ్యక్షులు బీరం రాజిరెడ్డి, చిరు పెల్లిసునీల్, పిట్ట కిషోర్, ఆకుల శ్రీధర్, దామ సతీష్, పైండ్ల రంజిత్, తడక విక్రమ్ గౌడ్, సాదా మధుకర్, ముత్యాల దేవేందర్, గాజుల రంజిత్ యాదవ్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, మిడిదొడ్డి నరేష్, నాయకులు కంచం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ధీరజ్ సాహూ అక్రమాస్తులపై కాంగ్రెస్ స్పందించాలి



**వరంగల్ వాయిస్, సంగెం :** రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడైన రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహు ఇంట్లో కొన్ని వందల కోట్ల నల్లధనం బయటపడినా కాంగ్రెస్ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించాలని, దేశ ప్రజలకు జవాబు ఇవ్వాలని బీజేపీ డిమాండ్ చేస్తూ నిరసనగా ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం పరకాల నియోజకవర్గం సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్ ఛౌకీధార్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి కీసరీ వీరయ్య, గొర్ల కాపరుల సెల్ కన్వీనర్ జక్క చేరాలు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ల్యాదల్ల రమణ, సీనియర్ నాయకులు నరహరి సమ్మిరెడ్డి, కోయ సుబ్బారావు, మండల ఉపాధ్యక్షుడు ముకుందం, కోశాధికారి కూస కరుణాకర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు హనుమకొండ యాకుబ్, శక్తి కేంద్ర ఇంచార్జులు రాంబాబు, హనుమకొండ స్వామి, బూత్ అధ్యక్షులు బోనాల కోమురయ్య, ఇమ్మడి బాబు, రమణాచారి, సింగారపు శ్రీనివాస్, ప్రభాకర్, ముస్కురాజు, భరత్, జలికె ఐలయ్య, గుండేటి పవన్, సాయి, నాల్లం శేఖర్, మెదరి స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు త్వరలోనే నెరవేర్చుతాం

### ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, నాగరాజు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ గౌరవ అధ్యక్షుడు, మాజీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా.పిల్లి సాంబశివ రావు ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.పిల్లి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న మూడు డీఏలు వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయించాలని కోరడంతో పాటు పలు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దీనికి సానుకూలంగా ఎమ్మెల్యేలు స్పందిస్తూ వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తిని సుదర్శన్ గౌడ్ టీజీపీఏ స్టేట్ ప్రెసిడెంట్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఐఎన్ టీయూసీ హైదరాబాద్, ఎండీ యజ్ దాని, ప్రెసిడెంట్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్, బ్రహ్మయ్య అధ్యక్షుడు, టీచర్స్ అసోసియేషన్ వరంగల్, తుపాకుల దశరథం కార్యదర్శి ఉద్యోగుల సంఘం, బూర నారాయణ గౌడ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ టీఎస్ ఆర్టీసీ, భూక్య శివాజీ ప్రెసిడెంట్ ఫారెస్ట్ డిపార్ట్ మెంట్, మంచిక ప్రమోద్ కుమార్ గౌడ్ సూపరింటెండెంట్ డీఎంహెచ్ఓ వరంగల్, కందకట్ల శరత్ బాబు ప్రెసిడెంట్ టీజీపీఏ హనుమకొండ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏ.వెంకటేశ్వర వర్మ జనరల్ సెక్రటరీ ఐఎన్ టీయూసీ ఉమ్మడి వరంగల్, ఎస్.రాజ్ కుమార్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐఎన్టీయూసీ వరంగల్, రేవూరి ప్రకాష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఐఎన్ టీయూసీ వరంగల్, కాషబోయిన రమేష్ ఐన్ టీయూసీ ఉపాధ్యక్షుడు వరంగల్, గుగులోత్ వీరేందర్ నాయక్ సెక్రటరి ఐఎన్ టీయూసీ వరంగల్, జి.మల్లయ్య జనరల్ సెక్రటరీ రిజిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్, ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుంచి చుక్క రవికుమార్, చిట్యాల భద్రయ్య, రాజేందర్, మినిస్టీ రియల్ అసోసియేషన్ నుంచి రవీందర్, లచ్చు నాయక్, సూపర్ వైజర్స్ అసోసియేషన్ నాయకులు, ఎండీ అబ్రాహార్ హస్మి, ల్యాబ్ టెక్నీసియన్స్ యూనియన్ సెక్రటరీ, సుదర్శన్ ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సంఘం నాయకులు, దాసరి యాదగిరి, వేణుగోపాల్, శివ, పరమేష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గ లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరూ కూడా మధ్యదళారులను, ఎవరిని కూడా ఆశ్రయించవద్దని అన్నారు. అలా ఎవరినైనా ఆశ్రయించి ప్రభుత్వ పథకాల కోసం డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే వారికి ప్రభుత్వ పథకాలు అందవని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే లబ్ధిదారులు తమకు గానీ, అధికారులకు గానీ తెలియజేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో చర్చించడం జరిగిందన్నారు. ఇటీవల వరకు ఎన్నికల కోడ్ ఉండడంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు అందలేదని, ఎన్నికల కోడ్ ముగియడంతో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి మైనారిటీ, బీసీ వెల్ఫేర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులు దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 220మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ లు రూ.2కోట్ల 20 లక్షల 25వేల 520ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, కాజీపేట మండలాల తహశీల్దార్లు విజయ్ కుమార్, భావ్ సింగ్, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ(శ్రీమాన్), తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్టురామ లింగేశ్వరుడికి అన్నాభిషేకం



**వరంగల్ వాయిస్, మడికొండ :** ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానములలో కార్తీక మాసం చివరి మంగళవారం అమావాస్య సందర్భంగా ఉదయం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించి తదుపరి భక్తులచే అభిషేకాలు చేయించారు. తదుపరి శుద్ధమైన నువ్వులనూనెతో తైలాభిషేకం నిర్వహించి, 54కిలోలతో అన్నాభిషేకం చేయగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శనం చేసుకొని, అభిషేకాలు చేశారు. రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. సాయంకాలం సూర్యాస్తమయం అనంతరం స్వామి వార్లకి ఆకాశ దీపోత్సవం నిర్వహించి, ప్రదోషకాల రుద్రాభిషేకం చేసి, లక్ష బిల్వార్చన చేసి విశేషంగా అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 13న బుధవారం గౌరీనక్తం సందర్భంగా అమ్మవారికి ఫల పంచామృతాలతో అభిషేకం చేసి, చతుషష్టి పూజలు చేయడం జరుపునని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కే .శేషు భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆటల పోటీలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగుల ఆటల పోటీలను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మంగళవారం ప్రారంభించారు. అదనపు కలెక్టర్ క్యారం బోర్డ్ ఆటతో ప్రారంభిస్తూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. క్యారం బోర్డు ఆటలో మొదటి స్థానంలో నిలిచిన డి.భాగ్య, వి.శైలు, సుదర్శన్, చెస్ లో డి.భాగ్య, మాధురి, జావెలిన్ త్రోలో పి.మగువ, వి.రఘు, పి.నగేష్, సతీష్, షార్ట్ పుట్ లో చిర్రా సతీష్, డి.భాగ్య, బి.నరేష్, డి.విజయ్ కుమార్ లు నిలువగా, ట్రై సైకిల్ రేస్ లో 125 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ఆర్.వరలక్ష్మి, డీఎంహెచ్ఓ అంబరీష, డీఈఓ రామారావు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ అనీల్, జిల్లా పీడబ్ల్యూడీ కమిటీ మెంబర్స్, ఎన్ పీఆర్ డీ వి.బాల కృష్ణ, ఎస్.కే.ఖాజా, టీఆర్ఎస్వీ వి.ఉపేందర్, సునీల్, రశీదా, సీడీపీఓ దెబోరా, వాహిని, పీఈటీ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ బి.చంప్లా నాయక్, పద్మావతి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఇమామ్, వీరభద్రం, ప్రవీణ్, వర్మ, రాజ కుమారి, అరుణ, శ్రీనివాసులు, భిక్షపతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర గురుకుల పాఠశాల మంజూరు చేయండి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నంకు వినతి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ నియోజకవర్గానికి మహాత్మా జ్యోతిరావు పూలే(బీసీ సంక్షేమ)బాలుర గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. మంగళవారం హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ లోని సంక్షేమ గురుకుల పాఠశాలల గురించి వివరించి, హుస్నాబాద్ బీసీ బాలుర గురుకుల పాఠశాల లేకపోవడం వల్ల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి అక్కడ నచ్చక మధ్యలో చదువు ఆపేస్తున్నారని, నాలుగు జిల్లాలకు కేంద్రంగా ఉన్న హుస్నాబాద్ లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల తీసుకు వస్తే ఇక్కడి విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని జనార్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేల్పుల ప్రసన్నకుమార్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్ముల భాస్కర్, నాయకులు జె గణేష్ ఉన్నారు.

## బాలికలకు చట్టాలపై అవగాహన



**వరంగల్ వాయిస్, ములుగు :** చేయూత ఫౌండషన్ ఆధ్వర్యంలో సఖి కేంద్రం సిబ్బందితో వెంకటాపురం మండలంలోని కేజీబీవీ స్కూల్ లో మహిళల, బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ ప్రసాద్ లాయర్ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి, ఫోక్స్ చట్టాల గురించి వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు సమస్య ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 181 గురించి వివరించడం జరిగింది. పిల్లలు ఎవరైనా సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి బంధువులు గానీ, చుట్టు పక్కల వారు ఎవరైనా పిల్లలను ఇబ్బంది పెడితే సఖి కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సఖి లీగల్ అడ్వకేట్ ప్రణయ్ ప్రసాద్ పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం జడ్పీటీసీ చేతుల మీదుగా సఖి పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, జడ్పీటీసీ పాయం రమణ, హెచ్ఎం సునీత, సఖి సిబ్బంది లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ ప్రసాద్, సైకో సోషల్ కౌన్సిలర్ కల్పన, కేసు వర్కర్ మౌనిక పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినిని సన్మానించిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు




**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు మంగళవారం కాజీపేట విష్ణుపురిలోని రిటైర్డ్ రైల్వే ఉద్యోగస్తుల కార్యాలయంలో స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో సంఘం అద్యక్షుడు సంగమయ్య మాట్లాడుతూ విశ్రాంత రైల్వే ఉద్యోగస్తుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు మాకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కోరారు. సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరూ నాకు సహాయ సహకారాలు అందించి నా గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేట రైల్వే ఉద్యోగస్తులకు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కాజీపేటను గతంలో ఉద్యమం పేరుతో గత శాసన సభ్యులు కాజీపేట ప్రాంతాన్ని వాడుకోవడం జరిగిందని, కానీ అభివృద్ధిని మాత్రం నిర్లక్ష్యం చేశారని, వీలైనంత త్వరలో మాస్టర్ ప్లాన్ రెడీ చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా రైల్వే సమస్యలు, రిటైర్డ్ ఉద్యోగులకు ఏమయినా సమస్యలు ఉంటే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, సయ్యద్ రజాలి, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమార్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, పి.ఆంజనేయులు, శివ కుమార్, క్రాంతి భారత్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంగమయ్య, సెక్రెటరీ కె.వి.రావు, కోశాధికారి కె.ఐలయ్య, ఎండీ.జహాంగీర్, కె.సమ్మైయః, ఎస్ఎం.అఫ్జర్, పి.యాదయ, డి.సురేందర్, ఎస్.రాములు, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన సోషల్ మీడియా టీం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యసశ్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలను టీపీసీసీ సోషల్ మీడియా టీం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ పెండ్యాల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం కో ఆర్డినేటర్ నక్క యక్కస్వామి, తొర్రూర్ బ్లాక్ కోఆర్డినేటర్ గంధం సతీష్, పాలకుర్తి బ్లాక్ కో ఆర్డినేటర్ కొండ శ్రీను, తొర్రూరు మండల కో ఆర్డినేటర్ కాసర్ల రవి కుమార్, పెద్దవంగర మండల కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, రాయపర్తి కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, కొడకండ్ల మండల కో ఆర్డినేటర్ బత్తుల వేంకన్న, దేవరుప్పుల మండల కోఆర్డినేటర్ గానుపాక ప్రదీప్, రాయపర్తి టౌన్ కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్, తొర్రూరు టౌన్ కోఆర్డినేటర్ బత్తిని రోహిన్ కుమార్ గౌడ్, బొమ్మర చంద్రమౌళి, తొర్రూర్ క్యాంప్ ఆఫీస్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





# ఫస్ట్ సింగిల్‌కు అంతా సిద్ధం

## పాటల విడుదల పై అభిమానుల్లో ఆత్రుత

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం సలార్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలకు రెడీ అవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ఏదో ఒక అప్‌డేట్‌తో మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నరు. సలార్ ఫస్ట్ సింగిల్‌కు అంతా సిద్దమైంది. హోంబలే మ్యూజిక్‌లో పాటలను మీ ముందుకు తీసుకురాబోతున్నామని ట్వీట్ చేశారు మేకర్స్. మరికొద్ది సేపట్లో ఫస్ట్ సింగిల్ ప్రకటన ఉండబోతుందన్న అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు మూవీ లవర్స్. ఇటీవలే లాంఛ్ చేసిన సలార్ ట్రైలర్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగ్రా మారుతోంది. ఇటీవలే సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకోగా.. సలార్‌కు సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తున్న సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్వీరాజ్ సుకుమారన్ హోం బ్యానర్ పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేస్తోంది. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను రిలీజ్ చేస్తుండగా.. నార్తిండియాలో అనిల్ తదని ఈ సినిమాను విడుదల చేస్తోంది. ఇక ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తోంది.







# సూర్యతో పనిచేయడం ఓ థ్రిల్: బాబీ డియోల్

28 ఏళ్ల తర్వాత 'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్నారు బాబీ డియోల్ . ప్రస్తుతం ఆయన వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. అటు తమిళం, ఇటు తెలుగు చిత్రాలతో ముందుకెళ్తున్నారు. తెలుగులో 'హరిహర వీరమల్లు'తోపాటు బాలకృష్ణ చేయబోయే ఓ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమిళంలో సూర్య నటిస్తున్న 'కంగువా'లో విలన్ గా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాలోని తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు బాబీ దేవోల్. 'కంగువా' కథ, అందులో నా పాత్ర బాగా నచ్చింది. ఇక చిత్ర బృందం అయితే ఎప్పటికీ గుర్తుండిపోతుంది. సూర్య నటన అద్భుతంగా ఉంటుంది. అలాంటి అంకితభావం ఉన్న నటుడితో పని చేయడం ఆనందంగా ఉంది. తమిళంలో నా తొలి చిత్రమిది. ఇప్పటి దాకా ఈ తరహా పాత్ర చేయలేదు. ఇందులోనేను చేస్తున్న పాత్ర నా కంఫర్ట్ జోన్లో లేదు. ఎందుకంటే నాకు ఈ భాష తెలియదు. రెండు నెలల్లో తమిళం నేర్చుకోలేను' అని అన్నారు. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నారు. శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. 38 భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఐమ్యాక్స్, 3డీ వెర్షన్‌లోనూ ఇది అందుబాటులో ఉండనుంది. దిశా పతానీ కథానాయికగా నటిస్తుండగా..వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.



# మూడోసారి.. రిలీజ్‌కు ముందే

## 21న విడుదల కానున్న డంకీ

## వైష్ణోదేవి ఆలయంలో షారూఖ్ పూజలు

ఒకే ఏడాది రెండు వెయ్యి కోట్ల సినిమాలు చేసిన హీరోగా షారుఖ్ ఖాన్ సంచలనం సృష్టించాడు. ఈ ఏడాది ప్రథమార్ధంలో 'పఠాన్'తో కలెక్షన్ కోత సృష్టిస్తే. ద్వితియార్ధంలో 'జవాన్'తో కలెక్షన్‌ల మోత మోగించారు. ఇప్పుడు ఏడాది చివర్లో మరో సంచలనానికి సిద్ధమవుతున్నాడు ఈ బాలీవుడ్ బాద్‌షా. ప్రస్తుతం షారుఖ్ నటించిన 'డంకీ' చిత్రం విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే. డిసెంబర్ 21వ తేదీన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర రిలీజ్‌కు ముందు షారుఖ్ ప్రముఖ పుణ్యక్షేత్రం జమ్మూకశ్మీర్‌లోని మాతా వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, ఏడాదిలో వైష్ణోదేవి ఆలయాన్ని షారుఖ్ సందర్శించడం ఇది మూడోసారి. జవాన్ చిత్రానికి ముందు గతేడాది డిసెంబర్‌లో షారుక్.. వైష్ణోమాతా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత 'పఠాన్' రిలీజ్‌కు ముందు కూడా ఆయన ఆ ఆలయాన్ని సందర్శించారు. ఆగస్టులో అక్కడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ రెండు చిత్రాలు సూపర్ డూపర్ హిట్ కావడంతో.. మూడోసారి 'డంకీ' రిలీజ్‌కు ముందు కూడా షారుఖ్ వైష్ణోదేవి ఆలయాన్ని సందర్శించారు. దీంతో ఈ చిత్రం కూడా హిట్ అవుతుందంటూ ఫ్యాన్స్ చెప్పుకుంటున్నారు.



# లవ్‌ట్రాక్‌లో పడ్డ అడవిశేష్..

టాలీవుడ్‌లో ఉన్న యంగ్ డైనమిక్ హీరోల్లో ఒకరు అడివిశేష్. క్షణం, గూడఛారి, మేజర్, హిట్ 2 సినిమాలతో హీరోగా తనకంటూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఈ క్రేజీ హీరో కాంపౌండ్ నుంచి ఇప్పటికే గూఢచారి 2 వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అడివిశేష్ కొత్త సినిమాకు సంబంధించిన ప్రకటన ఒకటి బయటకు వచ్చింది. ఈ సారి లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా.. ఆసియన్ సునీల్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. మొత్తానికి చాలా కాలం తర్వాత అడివిశేష్ నుంచి లవ్ ట్రాక్ రాబోతుండటంతో అంతా ఆసక్తి నెలకొంది. ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ అడివి శేష్.. 'జీ2' నుంచి ప్రీ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. శృతిహాసన్ ఆ మధ్య లవ్ అంటూ.. సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చింది. 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' సినిమాలతో హిట్స్ అందుకున్న శృతిహాసన్ రీసెంట్‌గా వచ్చిన 'హాయ్ నాన్న' సినిమాలోనూ మెరిసింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'సలార్'తో సంచలనానికి సిద్ధమవుతోంది. రీ ఎంట్రీలో స్టార్ హీరోలకే ఇంపార్టెన్స్ ఇచ్చిన శృతి.. ఇప్పుడు యంగ్ హీరో శేష్‌తో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమైంది. ప్రస్తుతానికి మేకర్స్ ఈ వివరాలను మాత్రమే రివీల్ చేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే అడివి శేష్ ఇప్పటి వరకు సస్పెన్స్ థ్రిల్లర్స్‌తో అలరిస్తూ వస్తున్నాడు. కానీ ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ చూస్తుంటే.. ఈ సినిమా విషయమై శేష్.. శృతిహాసన్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేసి తన ఆనందాన్ని తెలియజేశాడు. ప్రస్తుతం ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఇవేం పనులు..?

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంపై అసంతృప్తి**



**వరంగల్ వాయిస్, పరకాలు :** పరకాల పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇవేం పనులు అంటూ నిలదీశారు. పనులు ఇలా సాగితే మరో ఐదేళ్లయినా ఆస్పత్రి నిర్మాణం పూర్తి కాదంటూ మండిపడ్డారు. పట్టణంలో జరుగుతున్న ఆస్పత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును అధికారులతో చర్చించారు. అనంతర ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. ఆస్పత్రి నిర్మాణానికి నేషనల్ హెల్త్ మిషన్ కింద మంజూరైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి ప్రజలను మోసం చేసిందన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తికాకపోవడానికి మంత్రి హరీష్ రావు కారణమని ఎమ్మెల్యే ఆరోపించారు. పెండింగ్ బిల్లుల విషయంలో రెండు, మూడు రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. అందుకు కావాల్సిన వివరాలను తనకు అందించాలని రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు.

# మంత్రి దామోదర రాజనర్సింహకు అభినందనలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం హైదరాబాద్ లో పీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కలిసి, పుష్పగుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరాం నరసింహారెడ్డి ఉన్నారు.

# మాడ వీధుల నిర్మాణం చేపట్టండి

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కుడా వైస్ చైర్మన్‌తో కలిసి ఆలయ అధికారులతో సమీక్ష**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భద్రకాళి ఆలయ మాడ వీధుల పనులను వెంటనే ప్రారంభించాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దేవాలయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కుడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ భాషా, ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, అర్చకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మాడ వీధుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 కోట్లను మంజూరు చేయడం జరిగిందని, ఆలయం చుట్టూ 60శాతం నిర్మాణ పనులను చేపట్టడానికి తొలి దశలో భాగంగా రూ.11 కోట్ల పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున అట్టి పనులను వెంటనే ప్రారంభించుటకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు శ్రీమాన్, తోట వెంకటేశ్వర్లు, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, భద్రకాళి ఆలయ ఈఓ శేషు భారతి, ఈఈ భీమ్ రావు, స్మార్ట్ సిటీ పీఎంసీ ఆనంద్ ఓలేటి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు..

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆలయనికి విచ్చేసిన ఆయనకు దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆదిశంకరులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఎమ్మెల్యేకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా అధికారులు అజిత్ రెడ్డి, భీమ్ రావు, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధి ఈవీ శ్రీనివాస్ రావు, ప్రముఖ పారిశ్రామికవేత్త ముప్పిడి విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అదుపు తప్పిన బస్సు

**పలువురు ప్రయాణికులకు గాయాలు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ బస్టాండ్ నుంచి ఏటూరునాగారం బయలుదేరిన హనుమకొండ డిపో-2కు చెందిన ఆర్టీసి బస్సు ఓగులపూర్ వద్ద అదుపు తప్పి సైడ్ కాలువలోకి దూసుకుపోయింది. నేషనల్ హైవే పనులు జరుగుతున్న క్రమంలో అడ్డదిడ్డంగా మారిన రోడ్డుపై అదుపు తప్పిన బస్సు సైడ్ కాలువలో పడిందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో పలువరు ప్రయాణికులకు గాయలయ్యాయి. అంబులెన్స్ సాయంతో వారిని ఆసుపత్రికి తరలించారు.

## టాటా ఏస్ వాహనం దగ్ధం..

హనుమకొండ జిల్లా కరుణాపురంలో జాతీయ రహదారిపై టాటా ఏస్ వాహనం ప్రయాణికులతో వెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. క్షణాల వ్యవధిలో వాహనం నడిరోడ్డుపైనే దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 40 వ డివిజన్ నానమియా తోటలో పానుగంటి రేవతి ప్రసాద్ దంపతుల ఇంటిలో సంభవించిన షార్ట్ సర్క్యూట్ తో ఇంటిలోని వస్తువులు కాలి బూడిదైంది. మంగళ వారం ఉదయం 10.30గంటలకు ఇంట్లో హీటర్ వేయగానే షార్ట్ సర్క్యూట్ తో మంటలు లేచి ఇంట్లో ఉన్న ఏసీ, వాషింగ్ మిషన్, కూలర్, డ్రెస్సింగ్ టేబుల్, ఫ్యాన్లు, ఆరు డబ్బాల పెయింట్, ఐదు బస్తాల బియ్యంతోపాటు దుస్తులు కాలి బూడిదయ్యాయి. గదికి కిటికీలు లేనందున మంటలు పెద్ద ఎత్తున లేచాయని దీంతో ఇంటి గోడలకు పగుళ్లు ఏర్పడి, పెచ్చులూడాయి. సమాచారాన్ని అందుకు ఫైర్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. సంఘటన ప్రాంతాన్ని సందర్శించిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేలా అధికారుల దృష్టికి తీసుకొస్తానన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.4 లక్షల మేర నష్టం వాటిలిందని అంచనా వేశారు. విషయాన్ని ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ ఐ ఆనంద్ కుమార్, విలేజ్ అసిస్టెంట్ అన్నం సదానందం అగ్నిప్రమాదం జరిగిన ఇంటిని సందర్శించారు. స్థానికులు ఎండి యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ర్యాపేలింగ్, ట్రీ ల్యాడరింగ్ తదితర సాహసాపేతమైన కార్యక్రమాల్లో పాల్గొన్న నెక్కొండ, పర్వతగిరి కేజీబీవీ బాలికలకు మంగళవారం ఖిలా వరంగల్ ఏకాశిలా పార్కులో వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. విద్యార్థినుల ధైర్య సాహసాలకు కొనియాడకుండా ఉండలేమన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com